పదవ తరగతి

భౌతిక శాస్త్రము

పీరియడ్ పథకములు

# అధ్యాయం - 02 : రసాయన చర్యలు - సమీకరణాలు

## పీరియడ్ పథకము -04 : రసాయన చర్యలలో రకాలు

రసాయన సంయోగం - రసాయన వియోగం

| విషయ విశ్లేషణ | తరగతి గది వాతావరణం | బోధనాభ్యసన పరికరాలు |
|---|---|---|
| **రసాయన చర్యలలో రకాలు:**<br>రసాయన చర్యలు నాలుగు రకాలు. అవి<br>*రసాయన సంయోగము *రసాయన వియోగము<br>*రసాయన స్థానభ్రంశము*రసాయన ద్వంద్వవియోగం | **చర్చ:** రసాయన చర్యలు, వాటి రకాలను గురించి సాధారణఉదాహరణలతో చర్చించును. | ఛార్టు |
| **రసాయన సంయోగము:**<br>రెండు లేదా అంత కంటే ఎక్కువ పదార్థాల కలయికవల్ల ఒక క్రొత్త పదార్థం ఏర్పడే రసాయన చర్య.<br>A + B → AB<br>**ఉదాహరణకు:**<br>$2Mg\,(s) + O_2(g) \rightarrow 2MgO(s)$<br>ఉష్ణ గ్రాహక చర్య<br>$MgO\,(S) + H_2O\,(l) \rightarrow Mg(OH)_2\,(aq)$<br>ఉష్ణ మోచక చర్య<br>$CaO\,(s) + H_2O\,(l) \rightarrow Ca(OH)_2\,(aq)$<br>ఉష్ణ మోచక చర్య<br>$NH_3\,(aq) + HCl(aq) \rightarrow NH_4Cl\,(\uparrow)$<br>$C\,(s) + O_2(g) \rightarrow CO_2$ ఉష్ణ గ్రాహక చర్య<br>$S\,(s) + O_2\,(g) \rightarrow SO_2(g)$ ఉష్ణ గ్రాహక చర్య<br>**మరికొన్ని:**<br>$Ca(OH)_2 + CO_2 \rightarrow CaCO_3$ | **కృత్యం-4:** ఒక మెగ్నీషియం తీగముక్కను తీసికోవాలి. దానిని టాంగ్స్ తో పట్టుకోవాలి. స్పిరిట్ బర్నర్‌తో వేడి చేయాలి. ఏం జరుగుతుంది?<br>**పరిశీలన:** మెగ్నీషియం తీగముక్క చాలా ప్రకాశవంతంగా మండుతుంది. మరియు తెల్లని బూడిదను ఏర్పరచును. ఇదే మెగ్నీషియం ఆక్సైడ్.<br><br>**కృత&ం-5:** మెగ్నీషియం ఆక్సైడ్ బూడిదను ఒక బీకరులోకి తీసికోవాలి. దానికి 10మి.లీ.ల నీటిని కలిపాలి. ద్రావణాన్ని ఎర్ర లిట్మస్ తో పరీక్షించాలి.<br>**పరిశీలన:** మెగ్నీషియం ఆక్సైడ్ నీటితో కలిసి మెగ్నీషియం హైడ్రాక్సైడ్‌ను ఏర్పరచును. ఇది ఎర్ర లిట్మస్ కాగితాన్ని నీలం రంగులోకి మార్చును. కనుక ఇది క్షారము.<br><br>**కృత్యం-6:** ఒక బీకరులోనికి కొంత కాల్షియం ఆక్సైడును తీసికోవాలి. దానికి 20మి.లీ.ల నీటిని కలపాలి. ఎర్రలిట్మస్‌తో టెస్ట్ చేయాలి. ఏం జరుగును?<br>**పరిశీలన:** ఇది ఒక ఉష్ణమోచక చర్య. బీకరు వేడిగా ఉంటుంది. కాల్షియం ఆక్సైడ్ నీటితో కలిసి కాల్షియం హైడ్రాక్సైడ్‌ను ఏర్పరచును. ఇది ఎర్రలిట్మస్ కాగితాన్ని నీలం లోకి మార్చును. కనుక ఇది క్షారము.<br><br>**కృత్యం-7:** ఒక బీకరు లోనికి కొన్ని $NH_3$చుక్కలను తీసికోవాలి. దానికి కొన్ని చుక్కలు HCl ను కలపాలి. ఏం జరుగుతుంది?<br>**పరిశీలన:** $NH_3$మరియు HCl లు కలిసి $NH_4Cl$ అనే తెల్లని పొగలను ఏర్పరుస్తాయి. | స్పిరిట్ ల్యాంప్<br>మెగ్నీషియం<br>టాంగ్స్<br>బీకరు<br><br>బీకరు<br>MgO<br>నీరు<br>ఎర్ర లిట్మస్<br><br>బీకరు<br>CaO<br>నీరు<br>ఎర్ర లిట్మస్<br><br>$NH_3$<br>HCl<br>బీకరు |
| **రసాయన వియోగము:**<br>ఒక పదార్థం రెండు లేదా అంతకంటే ఎక్కువ పదార్థాలు గా విడిపోవడాన్ని రసాయన వియోగం అంటారు.<br>ఒక రసాయన వియోగ చర్యలో ఉష్ణం గ్రహించబడితే దానిని ఉష్ణ వియోగ చర్య అంటారు.<br>AB → A + B<br>**ఉదాహరణకు:**<br>$CaCO_3(s) \rightarrow CaO\,(s) + CO_2\,(\uparrow)$<br>ఇది సున్నపు తేటను పాలవలె తెల్లగా మార్చును.<br>$Ca(OH)_2 + CO_2 \rightarrow CaCO_3$ (రసాయన సంయోగం)<br>$Pb(NO_3)_2\,(s) \rightarrow PbO\,(s) + NO_2\,(\uparrow) + O_2\,(\uparrow)$<br>తెలుపు పసుపు జేగురు రంగు లేదు<br>$2AgBr\,(s) \rightarrow 2Ag\,(s) + Br_2\,(\uparrow)$<br>లేత పసుపు బూడిద రంగు<br>$2AgCl\,(s) \rightarrow 2Ag\,(s) + Cl_2\,(\uparrow)$<br>$2H_2O\,(l) \rightarrow 2H_2\,(g) + O_2\,(g)$<br>ఏ రసాయన చర్య జరగడానికి కాంతి అవసరం అగునో అలాంటి చర్యను కాంతి రసాయన చర్య అంటారు. | **కృత్యం-8:** ఒక టెస్ట్ ట్యూబ్ నందు కాల్షియం కార్బోనేటును తీసికోవాలి. దానిని స్పిరిట్ ల్యాంప్‌తో వేడి చేయాలి. ఏమి పరిశీలించారు? మండుతున్న పుల్లను టెస్ట్ ట్యూబ్ తెరచిన మూతి వద్ద ఉంచాలి. ఏమిజరిగినది?<br>**పరిశీలన:** మండుతున్న పుల్ల ఆరిపోయింది. ఎందుకనగా$CO_2$వాయువు విడుదల అయింది. కాల్షియం కార్బోనేటు వియోగం చెంది కాల్షియం ఆక్సైడ్ గానూ, కార్బన్ డై ఆక్సైడ్ గానూ విడిపోతుంది.<br><br>**కృత్యం-9:** ఒక టెస్ట్ ట్యూబ్ నందు లెడ్ నైట్రేటును తీసికోవాలి. దానిని స్పిరిట్ ల్యాంప్‌తో వేడి చేయాలి. ఏమి పరిశీలించారు? నిప్పు ఉన్న పుల్లను టెస్ట్ ట్యూబ్ తెరచిన మూతి వద్ద ఉంచాలి. ఏమి జరిగినది?<br>**పరిశీలన:** నిప్పు ఉన్న పుల్ల కాంతివంతంగా మండుతుంది.ఎందుకనగా $O_2$ వాయువు విడుదల అయింది. మరియు జేగురు రంగు వాయువు విడుదల అయి టెస్ట్ ట్యూబ్ గోడల వెంట అంటుకుంటుంది. లెడ్ నైట్రేట్ వియోగం చెంది లెడ్ ఆక్సైడ్, నైట్రోజన్ డై ఆక్సైడ్, ఆక్సిజన్ లను ఏర్పరచును.<br><br>**కృత్యం-10:** ఒక వాచ్ గ్లాసులోకి సిల్వర్ బ్రోమైడ్‌ను కొద్దిగా తీసికోవాలి. వాచ్ గ్లాసును ఎండలో కొంచెం సేపు ఉంచాలి. ఏం జరుగుతుందో పరిశీలించాలి?<br>**పరిశీలన:** పసుపు రంగులోని సిల్వర్ బ్రోమైడ్, గ్రే కలర్ లోని సిల్వర్‌గా వియోగం చెందును. | $CaCO_3$<br>పరీక్షనాళిక<br>స్పిరిట్ ల్యాంప్<br>అగ్గిపెట్టె<br><br>లెడ్ నైట్రేట్<br>పరీక్షనాళిక<br>స్పిరిట్ ల్యాంప్<br>అగ్గిపెట్టె<br><br>సిల్వర్ బ్రోమైడ్<br>వాచ్ గ్లాస్ |

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : nagamurthy.weebly.com